## క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం



సాయితేజను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి

**ఉప్పల్, మే 18:** క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి తగిన సహకారం అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌కు చెందిన సాయితేజ కరాటే పోటీల్లో పాల్గొని, బంగారు పతకం సాధించి, జాతీయ కరాటే పోటీలకు ఎంపికైనారు. ఈ మేరకు చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యేను సాయితేజ కలిశారు. ఈ సందర్భంగా సాయితేజను సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి, దేశం గర్వించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. క్రీడాకారులకు తన తోడ్పాటు ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ, పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సం

**మేడ్చల్ రూరల్:** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో శనివారం మైసమ్మ, పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు




కళాకారుల నృత్యప్రదర్శన

**ఉప్పల్, మే 18 :** ఉప్పల్‌లోని శిల్పారామంలో వారంతపు సంస్కాతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పేరిణి, ఆంధ్రనాట్యం ప్రదర్శనలు అలరించాయి. పుష్పాంజలి, బ్రహ్మగద్యం, జుగల్బంది, సంధ్యతాండవం, దేవి కైవారం, సరస్వతిగీతం, మేళప్రాప్తి, అదిగో అల్లదిగో, శబ్ధ పల్లవి, తదితర అంశాలలో ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివాని, కృతి, శ్రద్ధ, రమ్య, ప్రగ్య, నిత్యశ్రీ, సహస్ర, హరిణి, శ్రీవల్లి, ఝాన్సి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతకు ప్రత్యేక ప్రణాళిక:డీసీ



చెత్తను సేకరిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

**ఉప్పల్, మే 18 :** బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బంది శనివారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు సర్కిల్ పరిధిలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు డీసీ ఆంజనేయులు తెలిపారు. ఆరుబయట, నాలాలు, ఖాళీ పాట్లలో చెత్తను వేయవద్దన్నారు. స్వచ్ఛ ఆటోలకు చెత్తను అందించాలని పేర్కొన్నారు. చెత్తను అందించని వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో విస్తృతమైన అవగాహన కల్పిస్తామన్నారు. బాధ్యత రహితంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చివేత

**చర్లపల్లి, మే 18 :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్ డీమార్ట్ వద్ద ఏర్పడిన గుంతలను సంబంధిత సిబ్బంది పూడ్చివేశారు. వర్షంతో మ్యాన్‌హోల్ పొంగి పెద్ద గుంతగా ఏర్పడటంతో కాలనీ అధ్యక్షుడు పద్మారెడ్డి సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది శనివారం మ్యాన్‌హోల్ గుంతను పూడ్చి వేత పనులు చేపట్టడంతో పాటు డ్రైనేజీలో చెత్తను తొలగించారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**మల్కాజిగిరి, మే 18:** అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. క్రైం ఇన్‌స్పెక్టర్ రాజేందర్ గౌడ్ కథనం ప్రకారం... మధ్యప్రదేశ్‌కు చెందిన అన్వర్‌మిర్జ(45) ఇరవై సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి ఇందిరానగర్‌లో ఉంటు వ్యాపారం చేస్తున్నాడు. ఇతనికి భార్య పిల్లలు ఉన్నారు. వేసవి సెలవులకు ఇరవై రోజుల క్రితం భార్య పిల్లలు మధ్యప్రదేశ్‌కు వెళ్లారు. శుక్రవారం అన్వర్ భార్య ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో భార్య ఇందిరానగర్‌లోని ఇంటి పక్కలో ఉన్న వారికి సమాచారం ఇచ్చి ఇంట్లోకి వెళ్లి పరిశీలించమని కోరింది. వారు వెళ్లి చూసేసరికి అన్వర్‌మిర్జ బెడ్ రూంలోని మంచంపై మృతి చెంది ఉన్నాడు. అతని ముఖం, ఇతర శరీరభాగాలపై గాయాలు ఉండడంతో ఎవరో హత్యచేసి ఉంటారని అనుమానిస్తున్నట్లు సోదరుడు మున్నబర్‌ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, మే 18 : ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి (కేఎస్ఆర్)అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసీ) పరిధిలోని వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలు, బస్తీల ప్రజలు శనివారం కేఎస్ఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి ఆయాప్రాంతాల్లోని సమస్యలు పరిష్కరించాలని సూచించారు.



కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి సమస్యలు విన్నవిస్తున్న వివిధ కాలనీల నాయకులు

# ఇంటర్ సప్లిమెంటరీని పకడ్బందీగా నిర్వహించాలి

**మేడ్చల్, మే18(నమస్తే తెలంగాణ):** ఈనెల 24 నుంచి జూన్ 3 వరకు జరిగే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 50,443 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని జిల్లా పరిధిలో 89 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 36,940 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి 13,503 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:20 నుంచి సాయంత్రం 5: 30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షా కేంద్రాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని జిల్లా మెడికల్ అధికారికి అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని టీఎస్ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కిషన్, ఎసీపీ చంద్ర కుమార్ వివిధ విభాగాల అధికారులు సతీష్, సంపత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

## వాసవీమాతకు ప్రత్యేక పూజలు



వాసవీమాత జయంత్యుత్సువాల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

**మేడ్చల్, మే 18:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గడిమైసమ్మ తల్లి ఆలయంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత జయంత్యోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి అభిషేకం, సహస్ర పూర్వక అర్చన, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవి గుప్తా, వాసవీక్లబ్ అధ్యక్షుడు రమేశ్, కృష్ణమూర్తి గుప్తా, తాళ్లపల్లి జీవనజ్యోతి, రాగం సునీత, భవానీ, శ్రీదేవి, జ్యోతి, స్వాతి, రాధిక, రాజేశ్వర్, గోలి ప్రకాశ్, శ్రీనివాస్, శ్రీధర్, శ్రీనివాస్, బద్రినారాయణ, శివకుమార్, విజయ్, ఎల్ రాజు, తాళ్లపల్లి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటితో చేపలు మృత్యువాత

**ఘట్‌కేసర్ ,మే18:** ఘట్‌కేసర్ మండల పరిధిలోని ఏదులాబాద్ చెరువులో కలుషితం నీరు చేరడంతో వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి.ఇక్కడి ఎర్రమల్లె వాగునుంచి వచ్చే కలుషిత నీటితో చేపలు మరణిస్తున్నట్లు మత్స్యకారులు గుర్తించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి జవహర్‌నగర్ వచ్చిన కలుషిత నీరు ఎర్రమల్లె వాగు నుంచి ఏదులాబాద్ చెరువు నీటిలో కలువడంతో చేపలు మరణిస్తున్నట్లు తెలిపారు.చెరువులోని చేపల మృత్యువాతతో తీవ్ర నష్టాలకు గురికావల్సి వచ్చిందని, మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం చేపల మరణానికి కారణాలు తెలుసుకొని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఏదులాబాద్ చెరువులో మృతి చెందిన చేపలు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మల్కాజిగిరి, మే 18:** ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థుల నుంచి అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ మౌలాలిలోని ఆర్టీసీ కాలనీలో రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కాలేజీల్లో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ బాలురు, బాలికలు 5 నుంచి 8 తరగతి వరకు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ మౌలాలిలోని హెచ్‌డీఎఫ్‌సీ వద్ద నవ్య ఎంపైర్ భవనంలోని కాలేజీలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. మౌలాలి, సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్, బోయిన్‌పల్లిలోని రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కాలేజీలలో అడ్మిషన్‌ల కోసం ఫోన్ నబంర్లు 7995057903, 7995057901, 9059498757, 9603815158లో సంప్రదించాలని అన్నారు. ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు రిజర్వేషన్‌ల ప్రకారం అడ్మిషన్‌లు పారదర్శకంగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టెమ్రీస్ సెక్రటరీ ఆయేషా మస్రత్ ఖానమ్, ఆర్ఎస్‌సీ విజయ్‌కుమార్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఎండీ సబితా, ప్రిన్సిపాల్స్ మాధవి, గ్రేస్ మధుమతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కీసర, మే 18:** గుర్తు తెలియని మృతదేహం లభించిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలోని రాంపల్లి డంపింగ్‌యార్డు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..రాంపల్లిలోని డంపింగ్‌యార్డు సమీపంలోని క్వారీ రాళ్ల మధ్య సుమారు 55సంవత్సరాల వయస్సు గల పురుషుడి మృతదేహాన్ని మున్సిపాలిటీ సిబ్బంది శుక్రవారం గమనించి కీసర పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తలపై పెద్ద గాయం తగిలిన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. ఈ కేసును పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.







# ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యం



రమేశ్‌బాబుకి ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మే 18 : ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హాఫీజ్‌పేట్ డివిజన్ గంగారం ప్రాంతానికి చెందిన కొండపర్తి రమేశ్‌బాబు అత్యవసర వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైన రూ. 2 లక్షల ఎల్వోసీని బాధిత కుటుంబానికి శనివారం కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యసేవలకు ఆర్థికస్థోమత లేని వారికి సీఎం సహాయ నిధి ఓ వరంలా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీవారి కల్యాణం





స్వామివారి కల్యాణోత్సవానికి హాజరైన ప్రముఖులు, గ్రామస్తులు, భక్తులు. అలవేలుమంగ, పద్మావతి సమేత శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి

**శామీర్‌పేట, మే 18:** అలవేలుమంగ, పద్మావతి సమేత శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామ పరిధిలోని శ్రీబాలాజీ వేంకటేశ్వకస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీవారి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది.

ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 19న సత్యనారాయణస్వామి వ్రతాలు, పొన్నసేవ, 21న ఉదయం గరుడసేవ, హోమాలు, పూర్ణాహుతి, రాత్రి మొక్కుసేవలు, 22న తెల్లవారు జామున రథోత్సవం, 23న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అర్చకులు ఉపేందర్‌శర్మ, గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దాత నక్క ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మైసయ్య, వెంకటరాంరెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, జడ్పీటీసీ హరివర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ హనుమంత్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నర్సింలుయాదవ్, వైఎస్. గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, భిక్షపతి, పాల్గొన్నారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.164 of 2024**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS
Br.Mahabubnagar. ...Disputant
And
M/s Siddi Vinayaka Marbles & Granites and others ...Opponents

To **NOTICE**

1) M/s Siddi Vinayaka Marbles & Granites Pro. K. Dasharath Naik, S/o K. Laxman Naik, R/o Plot No.94, 95, 96, R.L.Nagar, Rampally (V), Keesara (M), Medchal (D) ...Opponents

Claim for Recovery of Rs. 12,90,367/- (Rupees Twelve lakhs Ninety thousand Three hundred Sixty Seven only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Maha bubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

# వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

శేరిలింగంపల్లి, మే 18 : వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద వర్షపునీరు నిలువకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచాలని జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కమిషనర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం శేరిలింగంపల్లిలోని వెస్ట్ జోన్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్, నాలెడ్జిసిటీ లాంటి ఐటీ కారిడార్ ప్రధాన ప్రాంతాలతో పాటు అన్ని ప్రధాన రహదారులు, కూడళ్లలో వర్షపునీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### అత్యవసర బృందాలు సిద్ధంగా ఉండాలి..

సర్కిళ్ల వారీగా జీహెచ్‌ఎంసీ ప్రత్యేక అత్యవసర బృందాలను వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. రహదారులపై నీరు నిండి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, జీహెచ్‌ఎం సీ ప్రత్యేక బృందాలు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారు లు రహదారులు, వివిధ కూడళ్ల మ ధ్యలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తం భాలు, చెట్లు తొలగించేందుకు చర్య లు చేపట్టాలని తెలిపారు. సమీక్షా సమావేశంలో వెస్ట్‌జోన్ డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఉపకమిషనర్ రజనీకాంత్ రెడ్డి, చందానగర్ ఉపకమిషనర్ వంశీకృష్ణతో పాటు యూసుఫ్‌గూడ, పటాన్‌చెరువు, ఆర్సీపురం సర్కిళ్ల ఉపకమిషనర్లు, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, విద్యుత్ శాఖ, ట్రాఫిక్, లాండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, రెవెన్యూ, జలమండలి అధికారులు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లిలోని వెస్ట్‌జోన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జడ్సీ స్నేహ శబరీష్

### విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 18 : వర్షాకాలం విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. శనివారం జోన్ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, జలమండలి, విద్యుత్, సీఎంఆర్ ఏజెన్సీ, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలతో కలిసి కన్వర్జెన్సీ మీటింగ్‌ను నిర్వహించారు. జడ్సీ మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలో రోడ్లు, జంక్షన్ల అభివృద్ధిపై దృష్టి సారించాలని, ఇప్పటికే మరమ్మతులు చేసిన జంక్షన్లలో తాత్కాలిక నిర్మాణాలను తొలగించాలని అన్నారు. శాశ్వత నిర్మాణాలను తొలగించేందుకు భవన యజమానులకు నోటిసులు జారీ చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సమస్యాత్మక ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రోడ్లపై నీరు నిల్వకుండా చూడాలని, వరద ముంపు సమస్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్ల ప్రక్కన సమస్యాత్మకంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించాలన్నారు. ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రక్కన కేటాయించిన స్థలంలోనే ఆర్టీసీ బస్సులను నిలపాలన్నారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ, ఈఈలు, డీసీలు, ఏఎంవోహెచ్‌లు, జలమండలి, విద్యుత్, ట్రాఫిక్, పోలీసులు,అధికారులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III-ADDL.JUINOR CIVIL JUDGE, AT :: MALKAJGIRI, MEDCHAL DIST.**
**OS.NO: 737 OF 2022**

Between:
Smt. A. Sukhu Bai & Others ...Plaintiffs
**AND**
Sri. S. Venkatesham & Others ...Defendants

To,
**1. SMT. VAKITLA NAGAMANI** @ SHOBHA,W/o late Sri. V. Narsimha Reddy, Age 64 years, Occ: House wife,
**2. SMT. VAKITLA KALPANA,** D/o late Sri. V. Narsimha Reddy, Age 33 years, Occ: House wife,
**3. SMT. VAKITLA KAVITHA,** D/o late Sri. V.N arsimha Reddy, Age 31 years, Occ: House wife,
All are R/o H. No. 5-37/2, Cheeryal Village, Keesara Mandal, Medchal Dist-501301.

Take Notice that the above suit is filed against you for Suit for Partition & Separate Possession and Declaration the defendant's documents as null & void in respect of agricultural land admeasuring Ac.01-30 Guntas or 0.70 Hectors in Sy. No. 350 situated at Cheryal Village & Gtrampanchayat, Keesara Mandal, Medchal- Malkajgiri District.

That after service of summons from the Hon'ble Court, it was reported by the Nazarat **(i) SMT. VAKITLA NAGAMANI @ SHOBHA** (D6), **(ii) SMT. VAKITLA KALPANA** (D7), **(iii) SMT. VAKITLA KAVITHA** (D8) that summons were returned with an endorsement "were left from your afore mentioned addresses", as such the Hon'ble Court ordered for this paper publication".

To take notice that, the matter is posted on dated **10-06-2024** for your appearance. You are here by informed to appear in the Court at **10:30 AM** on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

**// By Order of Hon'ble Courts //**
**R.VINOD KUMAR, K.R.GANESH**
**Advocates**
H.No.1-4-180/195A, 1st Floor, SBO Colony, Hi-Tension Road, Sainikpuri, Hyd-094.Cell: **9290000929 / 9948098480**